క్లుప్తంగా

పేద మహిళలకు చీరల పంపిణీ



ముత్తుకూరు : ఈస్టర్ పండగ సందర్భంగా ముత్తుకూరులోని చర్చిలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ చర్చి ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పాస్టర్ జెర్మియా, డీఎస్పాల్, ఏసురత్నం, ఏలియాలు వంద మంది మహిళలకు చీరలు అందజేశారు. యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ చర్చి ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ జెరిమ్రయా ఈ సందర్భంగా తెలిపారు. ఇండియన్ క్రిస్టియన్ బోర్డు జిల్లా సభ్యులు వాణి, సీహెచ్ ఇమానియేల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సభను విజయవంతం చేయండి

కోవూరు : మండలంలోని పడుగుపాడు జాతీయ రహదారి సమీపంలో సోమవారం ఉదయం జరుగనున్న గిరిజన ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు ఆదివారం మాట్లాడుతూ భారీ ఎత్తున జరిగే గిరిజన ఆత్మీయ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావు, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గిరిజన పెద్దలు తదితరులు హాజరవుతారన్నారు.

మనుబోలమ్మకు ప్రత్యేక పూజలు

మనుబోలు : మండల కేంద్రంలోని మనుబోలమ్మకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిసి రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించడంతో వైఎస్సార్‌సీపీ నేత, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు పొంగళ్లు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకుడు సాయిశర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే పక్కనే ఉన్న నాగార్పమ్మ, గంగమ్మ ఆలయాల్లో కూడా మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉభయకర్తలుగా చంద్రశేఖర్‌రెడ్డితో పాటు దువ్వూరు బ్రదర్స్ వారు వ్యవహరించారు.

హాయిగా జీవించాలి



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

కోవూరు : ఉద్యోగ విరమణ జీవితంలో భాగమే అని, శేషజీవితం హాయిగా జీవించాలని డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పడుగుపాడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న పాటూరి కృష్ణమూర్తి ఆదివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పడుగుపాడులో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. కృష్ణమూర్తి పంచాయతీ కార్యదర్శిగా నిష్పక్షపాతంగా పనిచేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చౌటూరి లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, జెడ్పీటీసీ శ్రీలత, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భగవద్గీత ప్రతుల పంపిణీ



భగవద్గీత ప్రతులతో స్థానికులు

మనుబోలు : మండలంలోని గురవిందపూడి, అనుపల్లిపాడు గ్రామాల్లో ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. ఏప్రిల్ 5న ప్రబోధానంద యోగీశ్వరులు జన్మదినం సందర్భంగా ముమ్మర ప్రచారం చేస్తున్నట్లు సమితి ప్రతినిధులు తెలిపారు. భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితంలో కార్యదక్షత, మంచి నడవడిక, నైతిక ప్రవర్తనకు మార్గదర్శిగా పనిచేస్తుందని చెప్పారు. ఫలితం ఆశించకుండా కర్మ చేయడం గీత నేర్పుతుందని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

నెల్లూరు(బృందావనం): ఈస్టర్ పర్వదినాన్ని నగరంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. చర్చిల్లో ప్రత్యేక ఆరాధనలను నిర్వహించారు.

- ఏబీఎం కాంపౌండ్‌లోని ది బాప్టిస్ట్ చర్చి లోన్‌స్టార్‌లో మూడు సర్వీసులను జరిపారు.
- సంతపేటలోని రోమన్ క్యాథలిక్ క్యాథెడ్రల్‌లో బిషప్ మోస్ట్ రెవరెండ్ ప్రకాశం నేతృత్వంలో ప్రత్యేక ఆరాధనలను నిర్వహించారు.
- రైల్వేఫీడర్స్ రోడ్డులోని లోన్‌స్టార్, జెమ్స్ ఆఫ్ క్రైస్ట్ చర్చిల్లో ఈస్టర్ ఆరాధనలను జరిపారు.
- వీఆర్సీ సమీపంలోని బాప్టిస్ట్ చర్చి డొనీహాల్లో సూర్యోదయ ఆరాధనలో వాక్యోపదేశాన్ని జ్యోతి జయకుమార్ నిర్వహించారు. అనంతరం హిందీ ఆరాధన, తదుపరి క్రీస్తు పునరుత్థాన విశిష్టతను సంఘ కాపరి రెవరెండ్ శ్యామ్‌సన్‌కుమార్ వివరించారు. గాయక బృందం ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. సంఘ చైర్మన్ సురేంద్ర బాబు, కార్యదర్శి అరుణ్‌కుమార్, కోశాధికారి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.
- నగరంలోని వివిధ చర్చిల్లో ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.
- చింతారెడ్డిపాళెంలోని ఆర్సీఎం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన విజయం సాధించాలని కాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం ఈస్టర్ శుభాకాంక్షలను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్రవంతి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏసునాయుడు, ఎమ్మెస్సెమ్ఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, జెడ్పీటీసీ సభ్యుడు మల్లు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుబేదారుపేటలోని ఆర్సీఎం చర్చిలో ప్రార్థనలు



ప్రార్థనలకు హాజరైన ఆదాల ప్రభాకర్‌రెడ్డి



భక్తి గీతాలను ఆలపిస్తున్న గాయక బృందం



డొనీహాల్ బాప్టిస్ట్ చర్చిలో ఆరాధన

గిరిజనులతో మాటామంతీ



నెల్లూరు(బారకాసు): రూరల్ పరిధిలోని 12వ డివిజన్ ఎస్టీ కాలనీలో గిరిజన కుటుంబాలతో మాటామంతీ కార్యక్రమాన్ని మేయర్ స్రవంతి ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారి కుటుంబాలకు ఏ విధంగా చేయూతనిచ్చాయి.. వారి జీవితాల్లో ఏ విధంగా వెలుగులు నింపాయనే అంశమై ఆరాతీశారు. చేయూత పథకం ద్వారా ఇచ్చిన మొత్తంతో టిఫిన్ బండిని ఏర్పాటు చేశామని రమణమ్మ తెలిపారు. నేతలు పవన్‌కుమార్‌రెడ్డి, ప్రసన్నకుమార్ రెడ్డి, మురళీరెడ్డి, రాజా, బూత్ కన్వీనర్ బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఈస్టర్

విడవలూరు : స్థానిక తెలుగు బాప్టిస్టు చర్చిలో ఈస్టర్ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ బి.లూకరాజు దైవ సందేశం ఇచ్చారు. అనంతరం చర్చి ప్రాంగణంలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఫోన్లను వలంటీర్లు స్వాధీనం చేయాలి



మనుబోలు : గ్రామ వలంటీర్లకు ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్‌లను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిమ్ కార్డులతో సహా స్వాధీనం చేయాలని ఈఓపీఆర్డీ వెంకటరమణ కోరారు. మనుబోలు మండల కేంద్రంలో పలువురు వలంటీర్ల నుంచి ఫోన్‌లు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలో మొత్తం 216 మంది వలంటీర్ల వద్ద సెల్‌ఫోన్‌లు ఉన్నాయని, వీరిలో ఇప్పటి వరకు 160 ఫోన్‌లు స్వాధీనం చేశారని తెలిపారు. మిగిలిన వారు కూడా ఇచ్చేయాలని సూచించారు. ఎన్నికల అనంతరం ఫోన్‌లను తిరిగి అందజేస్తామని తెలిపారు.

సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో సచివాలయ సిబ్బందితో మార్చి నెల పింఛన్ పంపిణీ చేస్తామని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 8వ తేదీ వరకు పింఛన్లను పంపిణీ చేస్తామన్నారు.

ఘనంగా 'విద్యావికాస్' వార్షికోత్సవం

నెల్లూరు(బృందావనం): ఉత్తమ నడవడికతో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఏడీఎంహెచ్ఓ ఖాదర్‌వలీ పేర్కొన్నారు. కొండాయపాళెం రోడ్డులోని జనహిత వాత్సల్య ఆశ్రమంలో గల భారతీయ విద్యావికాస్ స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. పుస్తకాల కొనుగోలు కోసం రూ.పది వేల విరాళాన్ని ఆశ్రమ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావుకు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్, ఎఫ్ఆర్ఎస్ నోడల్ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, జీవీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్, ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, జనహిత వాత్సల్య ఆశ్రమ కార్యదర్శి బాలుసుబ్బారావు, వైద్య, ఆరోగ్య శాఖ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు హరిబాబు, కల్పం శ్రీనివాసులు, ఖాదర్‌బాషా, పరిమళ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు

నెల్లూరు సిటీ: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరే వారి సంఖ్య అధికమవుతోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు.. చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరేందుకు పలువురు ముందుకొస్తున్నారు.

- 18వ డివిజన్లో టీడీపీ, బీజేపీ, జనసేన, వామపక్ష పార్టీలకు చెందిన 50 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మినీబైపాస్ రోడ్డులోని తన నివాసంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని చెప్పారు. కార్పొరేటర్ అశోక్ నాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దారా వంశీ, పుట్టా విజయ్‌కుమార్‌రెడ్డి, మారంరెడ్డి కుమార్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎద్దల వెంకటేశ్వర్లురెడ్డి, అంకయ్య, ఖాదర్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.
- 33వ డివిజన్ నేతాజీనగర్‌కు చెందిన 150 మంది యువకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. సాదిక్, ఆరవ పవిత్రన్, రమేష్, పవన్, నౌషాద్ తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నేతలు అలగర ప్రభాకర్, ముజామిల్, రాజేష్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మాశెం సుధీర్ కుమార్‌రెడ్డి, యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మంగళపూడి శ్రీకాంత్‌రెడ్డి, క్లస్టర్ – 3 అధ్యక్షుడు కమల్, పార్టీ జిల్లా కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.
- 23వ డివిజన్ పడారుపల్లికి చెందిన 120 మంది ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వర్ణా వెంకయ్య, కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ – 2 అధ్యక్షుడు పాతపాటి పుల్లారెడ్డి, మొయిళ్ల గౌరి, సురేష్‌రెడ్డి, వేమిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, యనమల మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- 34వ డివిజన్‌కు చెందిన వంద మంది యువకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ప్రవీణ్, అనిల్, గిరితేజ, సృజన్, నవీన్ వారి మిత్రబృందం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ డివిజన్ ఇన్‌చార్జి రియాజ్, నేతలు జగదీష్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
- సీపీఎం కార్యకర్తలు 15 మంది ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖాదర్‌బాషా, రఫీ, అబ్దుల్లా, జానీబాషా, అల్లాబక్షు తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి చెన్నారెడ్డి నవీన్‌రెడ్డి, నారాయణరెడ్డి, చిరంజీవి, పద్మనాభరెడ్డి, కామాక్షమ్మ, సందానీ తదితరులు పాల్గొన్నారు.
- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్య అనుచరులు 20 మంది టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 35వ డివిజన్‌కు చెందిన వంశీ, జోయల్, రజాక్, తరుణ్, రవితేజ, ప్రేమ్ తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి





పార్టీలో చేరిన వారితో ఆదాల

రూరల్ అభివృద్ధి ఆదాలతోనే సాధ్యం

నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధి ఆదాల ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమని ఆయన కుమార్తె హిమబిందు పేర్కొన్నారు. 33వ డివిజన్లోని నేతాజీనగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది ఆమె సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఆదాలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తంబి మేరీ, శ్రీదేవమ్మ, రంగనాయకమ్మ, లక్ష్మి, ప్రేమ్, వాసు, వెంకటేష్ తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి మేఘనాథ్ సింగ్, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నేతలు అశోక్‌దాసు, మోషే, వెంకటేశ్వర్లు, పవన్, శ్రీను, అశోక్, మైనార్టీ నేతలు షమీమ్, ముజామిల్, ఖాజా, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో హిమబిందు

35వ డివిజన్లో ఎన్నికల ప్రచారం



నెల్లూరు సిటీ: నగరంలోని 35వ డివిజన్లో ఎన్నికల ప్రచారాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని స్థానాలను తమ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని చెప్పారు. ముఖ్యమంత్రి పీఠాన్ని జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధిరోహించడం తథ్యమన్నారు. మేయర్ స్రవంతి, కార్పొరేటర్ యాకసిరి వాసంతి, డివిజన్ ఇన్‌చార్జి యాకసిరి శరత్, రంజిత్‌కిరణ్, పసుపులేటి శ్రీనివాసులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

నెల్లూరు సిటీ: నగరంలోని 35వ డివిజన్ పొదలకూరు రోడ్డులో గల మసీదులో ఇఫ్తార్ విందును మైనార్టీ నేత కంతర్ అలీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి రియాజ్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల సమావేశం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): బ్యాంక్ ఉద్యోగులతో సమావేశాన్ని నెల్లూరు జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి రాంబాబు, ఉదయ్‌కుమార్, రమణప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంబాబు

త్యాగరాజస్వామికి గాన నీరాజనం



కోదండరామస్వామి అలంకారం



పాతంగి సోదరుల గాత్ర కచేరి

నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో త్యాగరాజ స్మరణోత్సవాలను భిక్షాటన పూర్వక త్యాగరాజ స్మరణోత్సవ సభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కోదండరామస్వామి అలంకారంలో స్వామివారు దర్శనమిచ్చారు. చెన్నైకి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు పాతంగి సోదరుల గాత్రం అలరించింది. బద్రినారాయణ్, మాలి వాద్య సహకారం అందించారు. స్థానిక కళాకారులు ఆలపించిన త్యాగరాజ కీర్తనలు, పంచరత్నగోష్టి, వీణానాదం, హరికథలు అలరించాయి. కమిటీ శాశ్వత కార్యదర్శి యనమండ్ర నాగదేవీప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

అమర్‌నాథ్ ఘోష్‌కు నివాళి

నెల్లూరు(బృందావనం): అంతర్జాతీయ నృత్య కళాకారుడు అమర్‌నాథ్ ఘోష్ మృతి తీరనిలోటని కళాకారుడు వరదా పవన్‌కుమార్ పేర్కొన్నారు. అమెరికాలో ఇటీవల ఆయన మరణించిన నేపథ్యంలో పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో సంతాప సభను నాట్య కళాకారిణి పానుగోటి యశస్విని, నృత్య కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెల్లూరుకు చెందిన ఎందరో నృత్య కళాకారులు చెన్నైలో ఆయన వద్ద శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని చెప్పారు.



ప్రజా హక్కులను తాకట్టు పెట్టిన నారాయణ



మాట్లాడుతున్న పెంచలరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): నగర ప్రజల హక్కులను తాకట్టు పెట్టి.. కాంట్రాక్టర్ల వద్ద పర్సంటేజీలు నొక్కిఓడిపోయిన ఘనత టీడీపీ నేత నారాయణకే దక్కుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగరాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి విమర్శించారు. మాగుంట లేఅవుట్లోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. టిప్పర్ డ్రైవర్‌కు టికెట్ ఇచ్చే ధైర్యం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఉందని.. ఆ సాహసం టీడీపీ చేయగలదానని ప్రశ్నించారు. పింఛన్ల పంపిణీకి వలంటీర్లను దూరం చేసి.. అవ్వాతాతలకు ద్రోహం చేశారని మండిపడ్డారు. జనరంజకమైన పథకాలను టీడీపీ ఎప్పుడైనా ప్రవేశపెట్టిందానని ప్రశ్నించారు. ప్రజల వద్ద ఓట్లు అడిగే ధైర్యం తమ పార్టీకే ఉందని చెప్పారు. రాజకీయ చరిత్ర కలిగిన ఏసీ సుబ్బారెడ్డి నడవడికలను నేర్చుకోవాలని ఆనం వెంకటరమణారెడ్డికి హితవు పలికారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లో రామచంద్రయ్య అనే వ్యక్తికి వివిధ సంక్షేమ పథకాల రూపంలో రూ.12.49 లక్షల లబ్ధి చేకూరిందని, ఇది అభివృద్ధి కాదానని ప్రశ్నించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు లంకా రామశివారెడ్డి, శివసునీల్‌రెడ్డి, నేతలు కాకుటూరు లక్ష్మీసునంద, శ్రీధర్‌రెడ్డి, ఏసునాయుడు, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.